
epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 50 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 18 జనవరి 2026 | పేజీలు : 04



# బీసీరియస్‌గా..!

## జనగామ మున్సిపల్ పీఠంపై బీసీ నేతల గురి

కలిసొచ్చిన చైర్మన్ గిరి రిజర్వేషన్..! | పార్టీల టికెట్ల కోసం ముమ్మర ప్రయత్నాలు | అన్ని పార్టీల్లోనూ పోటా పోటీ

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మున్సిపల్ రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఒక్క సారిగా రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏకైక ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్న జనగామ మున్సిపాలిటీ పీఠం ఈ సారి బీసీ జనరల్‌కు రిజర్వు కావడంతో పట్టణంలో బీసీ నేతల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పట్టణంలోని పలు వార్డుల్లో రిజ్వర్వేషన్, చైర్మన్ గిరి రిజర్వేషన్ కలిసి వచ్చిన నేతల ఆనందం అంతా ఇంతా కాదు.. ఇక చైర్మన్ పీఠం రిజ్వరు అయినా.. వార్డు రిజర్వేషన్ కలిసి రాని నేతలు తమకు అనుకూలంగా ఉన్న వార్డులపై దృష్టి సారించి పావులు కదుపుతూ.. మొత్తానికి టికెట్ కోసం 'బీసీ'రియస్ గా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది.

**టికెట్ కోసం పోటాపోటీ..**

మున్సిపల్ రిజర్వేషన్లు ఖారారు కావడంలో జనగామ అన్ని రాజకీయ పార్టీల్లో రాజకీయ సమీకరణలు మొదలయ్యాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల్లో ఏళ్లు పనిచేస్తున్న సీనియర్ నేతలు, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సెకండ్ క్యాడర్ లీడర్లు, యువజన నేతలు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. రిజర్వేషన్లు ప్రకటించిన వెంటన పార్టీ పెద్దలను కలిసి తమను ఆశీర్వదించాలని వేడుకుంటూ.. తమ బలాబలాలను వివరించినట్టు తెలుస్తోంది. వారి విషయాలు సావధానంగా విన్న పెద్దలు త్వరలో నిర్ణయం తీసుకుంటామని వార్డుల్లో తమ కార్యాచరణ మొదలు పెట్టాలని సూచించినట్టు తెలిసింది.

## ఖరారైన మున్సిపల్ చైర్మన్, వార్డుల రిజర్వేషన్లు

- జనగామ మున్సిపల్ పీఠం బీసీ జనరల్
- స్టేషన్‌ఘన్‌పూర్ స్థానం ఎస్సీ జనరల్

వివరాలు 2 లో..



## పారదర్శకంగా వార్డుల రిజర్వేషన్లు

- జనగామ కలెక్టర్ రిజ్వన్ బాషా

2

రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ఖరారు ప్రక్రియ నిర్వహించారు.



## మేడారంపై నిఘా

4

- 450 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి సీతక్క




# ఖరారైన మున్సిపల్ రిజర్వేషన్లు

- **జనగామ మున్సిపల్ పీఠం బీసీ జనరల్‌కు..**
- **స్టేషన్‌ఘన్‌పూర్ స్థానం ఎస్సీ జనరల్**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీలోని 30 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్లను అధికారులు శనివారం ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీతో పాటు మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే విధంగా రిజర్వేషన్లను ఖరారు చేశారు. జనగామ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులు ఉండగా, ఎస్టీ (జనరల్) - 1, ఎస్సీ (మహిళా) - 2, ఎస్సీ (జనరల్) - 3, బీసీ (మహిళా) - 4, బీసీ (జనరల్) - 5, జనరల్ (మహిళా) - 9, జనరల్ - 6 వార్డులుగా కేటాయించారు.

**జనగామ వార్డు వారీగా..**

1వ వార్డు - ఎస్టీ (జనరల్) 2వ వార్డు - ఎస్సీ (జనరల్) 3వ వార్డు - బీసీ (మహిళా) 4వ వార్డు - బీసీ (మహిళా) 5వ వార్డు - ఎస్సీ (జనరల్) 6వ వార్డు - బీసీ (జనరల్) 7వ వార్డు - బీసీ (మహిళా) 8వ వార్డు - ఎస్సీ (మహిళా) 9వ వార్డు - జనరల్ (మహిళా) 10వ వార్డు - ఎస్సీ (మహిళా) 11వ వార్డు - జనరల్ (మహిళా) 12వ వార్డు - జనరల్ (మహిళా) 13వ వార్డు - జనరల్ 14వ వార్డు - జనరల్ 15వ వార్డు - జనరల్ 16వ వార్డు - జనరల్ (మహిళా) 17వ వార్డు - ఎస్సీ (జనరల్) 18వ వార్డు - బీసీ (జనరల్) 19వ వార్డు - జనరల్ (మహిళా) 20వ వార్డు - బీసీ (మహిళా) 21వ వార్డు - జనరల్ (మహిళా) 22వ వార్డు - జనరల్ (మహిళా) 23వ వార్డు - జనరల్ 24వ వార్డు - జనరల్ (మహిళా) 25వ వార్డు - బీసీ (జనరల్) 26వ వార్డు - బీసీ (జనరల్) 27వ వార్డు - జనరల్ 28వ వార్డు - జనరల్ (మహిళా) 29వ వార్డు - బీసీ (జనరల్) 30వ వార్డు - జనరల్

**స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ..**

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలోని 18 వార్డులకు సంబంధించిన వార్డు వారీ రిజర్వేషన్లను అధికారులు విడుదల చేశారు. ఈ నిర్ణయంతో స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.

**స్టేషన్ ఘనపూర్ వార్డు వారీగా...**

1వ వార్డు - ఎస్సీ (జనరల్) 2వ వార్డు - ఎస్సీ (జనరల్) 3వ వార్డు - ఎస్సీ (మహిళా) 4వ వార్డు - బీసీ (జనరల్) 5వ వార్డు - జనరల్ (మహిళా) 6వ వార్డు - జనరల్ 7వ వార్డు - బీసీ (మహిళా) 8వ వార్డు - జనరల్ 9వ వార్డు - జనరల్ 10వ వార్డు - ఎస్సీ (మహిళా) 11వ వార్డు - జనరల్ (మహిళా) 12వ వార్డు - జనరల్ (మహిళా) 13వ వార్డు - ఎస్సీ 14వ వార్డు - జనరల్ (మహిళా) 15వ వార్డు - జనరల్ (మహిళా) 16వ వార్డు - ఎస్టీ 17వ వార్డు - జనరల్ (మహిళా) 18వ వార్డు - బీసీ (జనరల్) ఈ రిజర్వేషన్లతో ఆయా వార్డుల్లో పోటీ చేసేందుకు ఆశావహులు సిద్ధమవుతుండగా, రాజకీయ పార్టీలు వ్యూహాత్మక సమావేశాలు ప్రారంభించాయి. ముఖ్యంగా మహిళలకు ఎక్కువ సంఖ్యలో వార్డులు కేటాయించడంతో మహిళా అభ్యర్థులకు ఇది మంచి అవకాశంగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక జనగామ మున్సిపాలిటీ చైర్మన్ పీఠం - బీసీ (జనరల్), స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ - ఎస్సీ (జనరల్)కు కేటాయించారు.

**ఉమ్మడి వరంగల్**
**12 మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు**

మహబూబాబాద్- ఎస్టీ మహిళ
కేసముద్రం- ఎస్సీ మహిళ
మరిపెడ- జనరల్ మహిళా
తొర్రూర్- జనరల్
డొర్నకల్- ఎస్సీ జనరల్
పరకాల- జనరల్
వర్ధన్నపేట- జనరల్
భూపాలపల్లి- బీసీ జనరల్
ములుగు- బీసీ మహిళ
నర్సంపేట- బీసీ మహిళా
జనగామ- బీసీ జనరల్
స్టేషన్ ఘన్‌పూర్ ఎస్సీ జనరల్






# పారదర్శకంగా వార్డుల రిజర్వేషన్లు

## కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ఖరారు ప్రక్రియని పారదర్శకంగా కలెక్టర్ నిర్వహించారు. జనగాం మున్సిపాలిటీ లోని 30 వార్డు లు, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లోని 18 వార్డుల రిజర్వేషన్ ఖరారు లో భాగంగా మున్సిపాలిటీలకు సంబందించి వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీల డెడికేషన్ కమిషన్ ప్రకారం, sc, st లది 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో లు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



### మల్లన్న నామస్మరణతో
# మార్మోగిన కొమురవెల్లి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్న క్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు కొమురవెల్లికి తరలివచ్చారు. స్వామి వారి కళ్యాణం అనంతరం సంక్రాంతి తరువాత వచ్చే మొదటి ఆదివారాన్ని పట్నం వారంగా పిలవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా ఈ జాతరలో మొదటి వారానికి హైదరాబాదు నుండి భక్తులు భారీ సంఖ్యలో కొమురవెల్లికి తరలి వస్తారు. హైదరాబాదు నుండి భక్తులు శనివారం సాయంత్రానికి భక్తులు కొమురవెల్లి కి చేరుకొని ముందుగా స్వామివారిని దూళి దర్శనం చేసుకున్నారు. ఆదివారం రోజున గంగరేని చెట్టు, ఆలయ ముఖ మండపంలో పంచరంగులతో పట్నాలు వేసి మొక్కులను తీర్చుకుంటారు. గంగరేని చెట్టుకు మొక్కుకొని ముడుపులను కడతారు. కళ్యాణ కట్ట వద్ద మల్లన్నకు తలనీలాలు సమర్పించుకొని కోనేటిలో స్నానమాచరించి కోర్కెలు తీర్చే కొమరవెల్లి మల్లన్న అంటూ స్వామి నామస్మరణ చేస్తూ గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడి గొల్ల కేతమ్మ బలిజ మేడలమ్మ లతో కొలువైన కొమురవెల్లి మల్లన్నను దర్శనం చేసుకుంటారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ వర్గాలు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**నేడే పట్నం వారం**

ప్రముఖ శైవ క్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న జాతర బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. జాతరలో మొదటి ఆదివారం హైదరాబాద్ నుంచి భక్తులు భారీగా తరలివస్తుండడంతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. నేటి ఆదివారాన్ని పట్నం వారంగా పిలుస్తారు. ఇందుకోసం ఆలయ అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. క్యూ కాంప్లెక్స్ ముందు భాగంలో తాత్కాలికగా క్యూలైన్లు, చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. మంచినీటిని ఏర్పాటు చేశారు. కొమరవెల్లి మల్లికార్జున స్వామిని దర్శనం కోసం వచ్చిన భక్తులకు లడ్డూలను కూడా ఏర్పాటు చేశారు. ఆలయ వర్గాలు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.



# ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

మద్దూరు, మన చౌరాస్తా : మద్దూరు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నర్సాయపల్లి సర్పంచ్ శనిగరం సత్యనారాయణ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మద్దూరు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, నర్సాయపల్లి సర్పంచ్ సత్యనారాయణ అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్యం, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీ ఏర్పాటు, అభివృద్ధి పనులైన ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షలతో మంజూరైన నూతన పంచాయతీ భవనం,రూ.20 లక్షలతో మంజూరైన రెండు మహిళ భవనాలు, రూ.8 లక్షలతో మంజూరైన పిట్టల గూడెం లోని ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్ వంటి అంశాలపై పాలక వర్గం చర్చించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గ సభ్యులతో కలిసి పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి, వార్డు సభ్యులు గట్టు సంతోష్, పోతుగంటి విజయ, ముస్త్యాల గీత, రాగుల బాలనర్సయ్య, దోప్ప కిషన్, చల్ల సంతోష్ రెడ్డి, తుమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా త్రిశూల స్నానం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో జరుగుతున్న జాతర బ్రహ్మోత్సవాలు శనివారం ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా వీరభద్ర స్వామి ఆలయంలో త్రిశూల స్నానం కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి కర్నూలు జిల్లాకు చెందిన వీరశైవ భక్తులు, భంగి మఠం నుంచి వచ్చిన అర్చకులు, వీరముష్టివారు పాల్గొని శైవ సంప్రదాయాలకు అనుగుణంగా త్రిశూలార్చన నిర్వహించారు. పల్లేరులు మోసుకుంటూ, వేద మంత్రోచ్చారణల నడుమ కోనేటిలో త్రిశూలాన్ని స్నానమాచరింపజేయడం ద్వారా వీరభద్ర స్వామి ఉగ్ర తత్త్వం, శక్తి స్వరూపాన్ని భక్తులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలు శివనామస్మరణ, జయజయధ్వానాలతో మార్మోగాయి. త్రిశూల స్నానం కార్యక్రమం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృప కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమం ద్వారా జాతర బ్రహ్మోత్సవాలకు మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పవిత్ర ఘట్టానికి సాక్షులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్, ఉత్సవ కమిటీ చైర్మన్ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, సీఐ పులి రమేష్, ఎస్ఐ ఎన్. రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగురి రాజు, ఆలయ పాలక మండలి సభ్యులు, అర్చకులు రాజయ్య, రాంబాబు తదితరులు పాల్గొని ఏర్పాట్లను



పర్యవేక్షించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించారు.

# రైతులకు ప్రోత్సాహకాలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సంఘం ఆవరణలో శనివారం రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ అంతర్జాతీయ స్థాయి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో తడి-పొడి పద్ధతిలో సుస్థిర వరి సాగు చేపట్టిన రైతులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ పరిశోధన సంస్థ తమ సంఘ రైతులను ఎంపిక చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. తడి-పొడి పద్ధతిని రైతులు విస్తృతంగా అనుసరించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గి లాభదాయకమైన వ్యవసాయం సాధ్యమవుతుందని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంటకు చెందిన శాస్త్రవేత్త డా. వెంకటేశ్వర రావు తడి-పొడి పద్ధతిలో వరి సాగు చేస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడి పెరుగుతుందని రైతులకు వివరించారు. కార్యక్రమంలో సంఘ నిర్వాహకులు, వ్యవసాయ అధికారులు, లబ్ధిపొందిన రైతులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.





# ముల్కనూర్‌లో పాట చిత్రీకరణ

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని ప్రసిద్ధ సమ్మక్క-సారక్క గద్దె వద్ద శనివారం జానపద పాట చిత్రీకరణ ఘనంగా జరిగింది. హుస్నాబాద్‌కు చెందిన జానపద కళాకారుల యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో సమ్మక్క-సారక్క దేవతల మహిమను, గిరిజన సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ ప్రత్యేక పాటను చిత్రీకరించారు. ఈ సందర్భంగా కుమారి ప్రార్థన తన తోటి కళాకారులతో కలిసి సంప్రదాయ నృత్యాలు ప్రదర్శిస్తూ భక్తులను ఆకట్టుకున్నారు. గిరిజన సంస్కృతి, ఆచారాలు, భక్తి భావం ఉట్టిపడేలా నృత్యాలు, వేషధారణ, గీతాల ద్వారా సమ్మక్క-సారక్కల పట్ల ఉన్న అపార విశ్వాసాన్ని చక్కగా చూపించారు. చిత్రీకరణ మొత్తం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. ఈ జానపద పాటకు కొరియోగ్రఫీని మనీ మైకేల్ అందించగా, కెమెరామెన్‌గా కమలి పటేల్ బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు, కళాకారులు పాల్గొని చిత్రీకరణను విజయవంతం చేశారు. ఈ జానపద పాట ద్వారా సమ్మక్క-సారక్క గద్దె ప్రాముఖ్యతతో పాటు గిరిజనుల ఆధ్యాత్మిక వారసత్వం మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లనుందని నిర్వాహకులు తెలిపారు.




# జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌లకు ఎంపిక

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాకు చెందిన విద్యార్థులు జాతీయ, దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫెయిర్‌లకు ఎంపికయ్యారు. గర్వకారణమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. కేజీబీవీ జనగామకు చెందిన జి. అక్షిత ఇన్స్పైర్ విభాగంలో Adjustable Bike Side Stand కాన్సెప్ట్‌తో జాతీయ స్థాయికి ఎంపిక కాగా.. జాతీయ బాలల సైన్స్ ఫెయిర్ విభాగంలో శ్రీనివాస చారి TLM, కె. మయూరి Man Made Ozone Layer ప్రాజెక్టులతో అరబిందో హై స్కూల్ తరపున సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 19 నుంచి ప్రారంభమయ్యే సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లోనూ ప్రతిభను చాటాలని కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు.



# హుస్నాబాద్‌లో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్ డిపో ఎదుట రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు శుక్రవారం నిరసన తెలిపారు. 2017 నుండి పెండింగ్‌లో ఉన్న తమ రిటైర్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. బకాయిలు అందక అప్పులు తీరక, అధిక వడ్డీలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పెళ్లిళ్లు, చదువులు, అనారోగ్య చికిత్సల కోసం చేసిన అప్పులు తీర్చలేక మానసిక వేదనకు గురవుతున్నామని తెలిపారు. వెంటనే ఆర్టీసీ ఉన్నత అధికారులు స్పందించి బకాయిలను విడుదల చేసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎడిసిలు ప్రభాకర్, యం.పి. రెడ్డి, రాధాకృష్ణ, డ్రైవర్లు రాములు, రాజిరెడ్డి, కనుకయ్య, శంకర్, కనకరాజు, ఆంజనేయులు, సత్తయ్య, మైసయ్య, వి.జె. రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**హన్మకొండ, మన చౌరాస్తా :** కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి,వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం గా వెయ్యి స్థంబాల ఆలయం లో కొనసాగుతున్న పనులు, భద్రకాళి మాడ వీధులతో పాటు వరంగల్ బస్ స్టాండ్ నిర్మిత తదితర అభివృద్ధి పురోగతిపై సమీక్షిస్తు ఇప్పటివరకు పూర్తి చేసిన పనుల వివరాలను కుడా అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేయుటకు దిశా నిర్దేశ్యం చేశారు. ఈ కార్యక్రమం లో కుడా సి పి ఓ అజిత్ రెడ్డి ఈ ఈ భీమ్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూరు అభివృద్ధికి కృషి చేయాలి

- విద్యుత్, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష



**తొర్రూరు, మన చౌరాస్తా :** తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి తొర్రూరు మున్సిపల్ మరియు విద్యుత్ శాఖ అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో తొర్రూరు పట్టణ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ, విద్యుత్ సరఫరాలో లోపాలు, తరచుగా జరుగుతున్న విద్యుత్ అంతరాయాలు వంటి అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో సమగ్రంగా చర్చించారు. ◌జలు ఎదుర్కొంటున్న సమస్యలను వేగంగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పని చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, మురుగునీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన పనులు, ప్రగతి వివరాలను ఎమ్మెల్యేకు వివరించగా, పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే స్పష్టంగా సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సమన్వయంతో పనిచేయాలని వారు హితవు పలికారు. సమీక్ష సమావేశం ద్వారా తొర్రూరు పట్టణ అభివృద్ధికి అవసరమైన చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం లభించిందని, రానున్న రోజుల్లో పట్టణంలో మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.



# మేడారంపై నిఘా

- కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి సీతక్క
- 450 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**మేడారం, మన చౌరాస్తా :** మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మేడారంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, అక్కడి నుంచి కొనసాగుతున్న భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. జాతర ప్రాంతం అంతటా సుమారు 450 సీసీ కెమెరాల ద్వారా పోలీసులు కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని భారీ ఎల్ ఈడీ స్క్రీన్‌పై జాతర ప్రాంగణంలో జరుగుతున్న కార్యక్రమాలు, భక్తుల రాకపోకలు, జనసాంద్రత పరిస్థితులను మంత్రి సీతక్క ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరిగితే పోలీసులు ఎలా స్పందిస్తారు, ముందస్తు చర్యలు, సన్నాహాలు ఏమిటన్న అంశాలను పోలీస్ అధికారులు మంత్రికి వివరించారు. భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రతి చిన్న అంశాన్ని కూడా అప్రమత్తతతో పర్యవేక్షించాలని మంత్రి సీతక్క పోలీస్ అధికారులకు స్పష్టంగా ఆదేశించారు. భక్తులు నిర్భయంగా, ప్రశాంతంగా జాతరలో పాల్గొనేలా భద్రతా ఏర్పాట్లు ఉండాలని, పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పరకాల మున్సిపాలిటీ స్థానాలకు

# రిజర్వేషన్లు ఖరారు

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ల డ్రా
- హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ, మన చౌరాస్తా :** పరకాల మున్సిపల్ కు సంబంధించిన 22 వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల మున్సిపల్ పరిధిలోని 22 వార్డు స్థానాలకు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిన రిజర్వేషన్లకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ డ్రా తీశారు. డ్రా తీసిన వార్డుల రిజర్వేషన్ల జాబితాను కలెక్టర్ ప్రకటించారు. 1వ వార్డు అన్ రిజర్వ్డ్, 2వ వార్డు జనరల్ మహిళ, 3వ వార్డు బీసీ మహిళ, 4వ వార్డు ఎస్సీ మహిళ, 5వ వార్డు బీసీ మహిళ, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు అన్ రిజర్వుడ్, వార్డు అన్ రిజర్వుడ్, 9వ వార్డు అన్ రిజర్వుడ్, 10వ వార్డు జనరల్ మహిళ, 11 వ వార్డు ఎస్సీ జనరల్, 12వ వార్డు జనరల్ మహిళ, 13వ వార్డు జనరల్ మహిళ, 14వ జనరల్ మహిళ, 15వ వార్డు బీసీ జనరల్, 16వ వార్డు బీసీ జనరల్, 17వ వార్డు ఎస్సీ మహిళా, 18వ వార్డు జనరల్ మహిళ, 19వ వార్డు ఎస్సీ జనరల్, 20వ వార్డు ఎస్టీ జనరల్, 21వ వార్డు ఎస్సీ జనరల్, 22వ వార్డు బీసీ మహిళ కు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య గత రిజర్వేషన్లు, ప్రస్తుత రిజర్వేషన్ల కేటాయింపు గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి, పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి. శ్రీనివాసరావు, ఆర్పి జయంత్ లాల్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రజనీకాంత్, ప్రవీణ్ కుమార్, సయ్యద్ ఫైజుల్లా, రాజు, వెంకట్, నేహాల్, శ్రీనివాస్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబాలను

# పరామర్శించిన మాజీ మంత్రి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్త గాదెపాక శ్రీనివాస్ తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను శనివారం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటాని కి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఎడవెల్లి పెద్దాపురం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసు కున్న ఆయన వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు పాము శ్రీనివాస్,పార్టీ మండల గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి కృష్ణ,వార్డు సభ్యులు వీరమనేని హన్మంతరావు, కత్తి దస్తగిరి,కమ్మగాని సుధాకర్ గౌడ్ ,నాయకులు అంగిడి ఎల్లయ్య,ఎడవెల్లి రమేష్ రాజా, మహిళ నాయకురాలు మీనా తదితరులు ఉన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**